ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- తాసీల్దార్ల సమావేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 17: ఈ నెల 28 నుంచి ప్రారంభంకానున్న ఇంటింటి సర్వేను బీఎల్‌వోకు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో తాసీల్దార్‌లతో సమావేశం ఏర్పాటు చేసి స్పెషల్ సమ్మరి రివిజన్, ఆదాయ కుల ధ్రువపత్రాల జారీ, ధరణిలో పెండింగ్ దరఖాస్తులు, సీఎం ప్రజావాణి, లోకల్ ప్రజావాణి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ఇంట్లో అయినా ఎక్కువ ఓటర్లు ఉండి పోలింగ్ కేంద్రాలు వేర్వేరుగా ఉంటే వాటిని సరిచేసి అందరి ఓట్లు ఒకేకేంద్రం పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్కరికి రెండు చోట్ల ఓటు ఉంటే ఒకదాన్ని తొలగించి ఓటరు కోరుకున్న పోలింగ్ కేంద్రంలో వారి ఓటును ఉంచాలన్నారు. ఇంటింటి సర్వేకు బీఎల్‌వోలను సిద్ధం చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఇచ్చే కుల, ఆదాయ ధ్రువపత్రాల విషయంలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో అదనపుకలెక్టర్ మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, తాసీల్దార్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చిట్టెం పరామర్శ

పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్, ఆగస్టు 17: భారత రాష్ట్ర సమితి మక్తల్ మండలం ముష్టిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జ్యోతి బెల్లం శ్రీనివాస్ రెడ్డి తండ్రి బెల్లం హనుమంత్ రెడ్డి మరణించిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్‌రెడ్డి శనివారం ఉదయం హనుమత్‌రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు

ఏవీఆర్ కాలనీ గ్రామపంచాయతీగా గుర్తింపు

సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

భూత్పూర్, ఆగస్టు 17 : మండలంలోని కరివెన గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భట్టుపల్లితాండా కరివెన ప్రాజెక్టులో మునిగిపోయింది. ఆ తాండావాసులంతా కలిసి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రోత్సాహంతో, కేసీఆర్ ప్రభుత్వ సహకారంతో సొంతంగా ఓ కాలనీగా ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే ప్రోత్సాహం ఎంతో ఉంది. 80 మందికి ఇండ్ల నిర్మాణానికి, సీసీ రోడ్ల నిర్మాణం, వైనేజీ ఏర్పాటు చేశారు. ఈ (ఆల వెంకటేశ్వర్‌రెడ్డి) కాలనీని ప్రత్యేక గ్రామ పంచాయతీగా గతవివరి అసెంబ్లీ సమావేశంలో గ్రామ పంచాయతీగా గుర్తింపుపొంది, గెజిట్ వచ్చింది. ఇందుకు తాండావాసులు సంబురాలను జరుపుకొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ స త్తూర్ బస్వరాజ్‌గౌ డ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ నారాయణగౌడ్, సత్యనారాయణ, దశరథ్‌నాయక్ పాల్గొన్నారు.

పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ల్యాప్‌టాప్ చోరీ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 17: పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా.చంద్రకిరణ్ ల్యాప్‌టాప్ చోరీకి గురైంది. శుక్రవారం పీజీ కళాశాల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ భవనంలోని స్టాఫ్‌రూంలో తన ల్యాప్‌టాప్ ఛార్జింగ్ పెట్టి ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో వివిధ విభాగాధిపతుల సమావేశం నిర్వహణతో పాటు పీజీ కళాశాల వైద్య విద్యార్థిని ఫైనల్ వైవా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలోనే రూ.60వేలు విలువైన ల్యాప్‌ను గుర్తుతెలియని వ్యక్తి ఎత్తుకెళ్లారు. భోజన విరామం అనంతరం స్టాఫ్ రూంకు వచ్చి తన ల్యాప్ లేకపోవడాన్ని గుర్తించిన ప్రిన్సిపాల్ సంబంధిత విభాగం సిబ్బంది, అధ్యాపకులతో వివరాలు ఆరా తీశారు. అనంతరం పోలీసులకు శనివారం రాత్రి ఫిర్యాదు చేశారు.

బంద్ ప్రశాంతం

- పాలమూరులో నిరసన ర్యాలీలు

గడియారం చౌరస్తా వద్ద మూసిన దుకాణాలు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ/ భూత్పూర్/హన్వాడ ఆగస్టు 17 : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న నరమేధాన్ని నిరసి స్తూ హిందూ ఐక్యవేదిక పాలమూరు, ధార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీలు నిర్వహించారు. టీటీడీ కల్యాణ మండపం నుంచి వన్‌టౌన్ తెలంగాణ కూడలిలో ర్యాలీలు నిర్వహించారు. హన్వాడలో ర్యాలీ నిర్వహించి దుకాణాలను బంద్ చేశారు. అనంతరం కలెక్టర్ విజయేందర బోయి వినతి పత్రం అందజేశారు. కాగా భూత్పూర్ పట్టణంలో దుకాణాలను మూసివేశారు.

మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

జడ్చర్ల, ఆగస్టు 17: మున్సిపల్ కార్మికుల సమస్యలను తప్పుదోవ పట్టిస్తూ కార్మికులను మోసం చేస్తున్న జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్, సీఐటీయూ జడ్చర్ల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పుర కార్యాలయం వద్ద జనరల్‌బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి కిల్లెగోపాల్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో తెలుగుసత్యయ్య, ఆకుల వెంకటేశ్, మహేష్, కృష్ణ, సాగర్, కేశవులు, నర్సింహ, యాదమ్మ, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రభుత్వ, ప్రైవేట్ ఓపీ సేవలు బంద్

- పాలమూరులో వైద్య విద్యార్థులు, వైద్యులు ర్యాలీ, ధర్నా
- కోల్‌కతా ఘటనపై నిరసనల వెల్లువ

మహబూబ్‌నగర్/మహబూబ్‌నగర్ విద్యావిభాగం ఆగస్టు 17: కోల్‌కతా ఘటనను నిరసిస్తూ శనివారం మహబూబ్‌నగర్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, సిబ్బంది ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అమ్మాయిలపై జరుగుతున్న దాడులను తెలంగాణ చౌరస్తాలో నాటకాన్ని ప్రదర్శించారు. అంతకుముందు పాలమూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యుల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంమోహన్ మాట్లాడుతూ వైద్య విద్యార్థిని హత్యాచార ఘటన బాధ్యులను ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే, తాము రోగుల ప్రాణాలు కాపాడుతామంటూ నినదించారు. అనంతరం జూనియర్ డాక్టర్లు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డాక్టర్లకు రక్షణ లేదని, మహిళా వైద్యవిద్యార్థినులు వేధింపులకు గురవుతున్నామని కలెక్టర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. సీసీ కెమెరాలు కూడా లేవని, వెంటనే తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు, వైద్యవిద్యార్థులు, ప్రైవేట్, ఆయూష్, ఎస్వీఎస్ మెడికల్ కళాశాల వైద్యులు, నవోదయ వైద్య విద్యార్థినులు, ల్యాబ్‌టెక్నీషియన్లు, మెడికల్ దుకాణాలు, డాక్టర్లు శామ్యూల్, వినోద్, విజయ్‌కాంత్ పాల్గొన్నారు.

పీయూలో కొవ్వొత్తుల ర్యాలీ

కోల్‌కతా ఘటనను నిరసిస్తూ పీయూ ఫార్మసీ, వివిధ విభాగాల విద్యార్థుల ఆధ్వర్యంలో పాలమూరు విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఅలాగే పీయూ ఎదుట

భూత్పూర్ పీహెచ్‌సీ నల్లబ్యాడ్జీలతో తతనిరసన వ్యక్తం చేస్తున్న డాక్టర్లు

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శివ, నగేశ్, ఓంప్రకాశ్, శివప్రసాద్, శశి పాల్గొన్నారు.

నారాయణపేటలో

ఆగస్టు 17: నారాయణపేటలో శనివారం గ్రామీణ వైద్య సేవకుల సంఘం చింతలయ్య, నారాయణరావు, సత్యకుమార్, నాగమణి పాల్గొన్నారు.

దేవరకద్రలో..

పీయూఎదుట కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

దేవరకద్ర, ఆగస్టు 17 : కోల్‌కతాలో వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటనకు పట్టణంలో వైద్యులు నిరసనగా తెలిపారు. శనివారం ప్రాథమిక వైద్యసిబ్బంది మధ్యాహ్న భోజనవిరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి దవాఖాన ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, ఆగస్టు 17 : పట్టణ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన ఘటనకు నిరసనగా వైద్యులు, పీహెచ్‌సీ బృందం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు అబ్దుల్‌రబ్బు, జహీరొద్దీన్, సీహెచ్‌వో అయూబ్ ఖాన్, స్టాఫ్‌నర్స్ స్వాతి, సూపర్‌వైజర్ సుధాకర్, ఏఎన్ఎంలు, హెల్త్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, ఆగస్టు 17: మక్తల్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

పేటలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్ఎంపీలు, పీఎంపీలు

మక్తల్‌లో జాతీయ రహదారిపై నిరసన

పాఠశాలల్లో ఘనంగా రక్షాబంధన్

దేవరకద్ర, ఆగస్టు 17 : మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం విద్యార్థులు ఘనంగా రక్షాబంధన్‌ను ఘనంగా నిర్వహించారు. మండలంలోని శ్రీవాణి శిశుమందిర్, డోకూర్ సమీపంలోని తపోవన్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు రక్షాబంధన్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో రక్షాబంధన్

నారాయణపేట, ఆగస్టు 17: పట్టణంలోని పలు పాఠశాలల్లో రక్షాబంధన్ ఘనంగా జరుపుకున్నారు. బాలికలు బాలురకు రాఖీలు కట్టి శుభాకాంక్ష లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయు లు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

మరికల్‌లో..

మరికల్, ఆగస్టు 17: మరికల్‌లోని ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో రక్షాబంధన్ విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థినులు, విద్యార్థులకు రాఖీ కట్టారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, ఆగస్టు 17 : పట్టణ పరిధిలోని సాహితీ కాన్సెప్ట్ పాఠశాలలో శనివారం రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం విద్యార్థులతో రాఖీ అను అక్షరాలతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ : సాహితీ కాన్సెప్ట్ పాఠశాలలో..

ధర్మరక్షణకు కృషి చేయాలి

ధన్వాడ, ఆగస్టు 17: సమాజంలోని ప్రతిఒక్కరూ రాఖీ పండుగను జరుపుకొని దేశ రక్షణ, ధర్మరక్షణకు కృషి చేయాలని ధర్మజాగరణ సమితి నాయకులు అశ్విని సత్యనారాయణ, నీరిటి నారాయణ కోరారు. శనివారం మండలంలోని కంసాన్‌పల్లిలో ఇంటింటికీ తిరిగి రాఖీలను కట్టారు. కార్యక్రమంలో నారాయణచారీ, సాంబశివుడు, తమ్మన్న, కురువబాలప్ప, హన్మంతు, వెంకటేశ్, నాగయ్య, శంకరయ్య పాల్గొన్నారు

పేట :హంసవాహిని ఉన్నత పాఠశాలలో..

మరికల్‌లో విద్యార్థులకు రాఖీలు కడుతున్న దృశ్యం

దేవరకద్ర : తపోవన్ ఉన్నత పాఠశాలల్లో.

వరి పంటలు జలమయం

మందిపల్లిలో నీటమునిగిన వరి పంట

ధన్వాడ/మరికల్, ఆగస్టు 17: కోయిల్‌సాగర్ కుడికాలువ నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ధన్వాడ మండలం మందిపల్లి సమీపంలో కాల్వలో తట్టు ప్రాంతంలోని మాధవరెడ్డి పొలంలోకి నీరుచేరి, సుమారు నాలుగు ఎకరాల్లో వరిపంట నీటమునిగింది. అప్పంపల్లి చెరువు అలుగుపారడంలో కంసాన్‌పల్లికి చెందిన పరిగి వెంకట్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పొలాల్లోకి నీళ్లు చేరాయి. అలాగే మరికల్‌లోని ధర్మన్న కుంటచెరువు అలుగుపారడంతో పక్కనే ఉన్నవరిపొలాలు జలమయమయ్యా యి. వర్షంనీరు, చెరువునీరు కలిసి పారడంతో వరిపంటలన్నీ నీటమునిగాయ ని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు మండలాల్లో సుమా రు 20ఎకరాల వరకు వరిపంట లు నీటమునిగాయని తెలిపారు. నష్టపరిహారం అందించాలని కోరారు.

రాష్ట్రస్థాయి మహిళా ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

జడ్చర్ల, ఆగస్టు 17: రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా ఫుట్‌బాల్ పోటీలకు జడ్చర్ల బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ఎంపికయ్యారని ప్రధా నోపాధ్యాయులు చంద్రకళ తెలిపారు.

ఈనెల 18నుంచి 20వతేదీ వరకు నిజా మాబాద్ జిల్లాలో జరిగే పదో రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా ఫుట్‌బాల్ పోటీల్లో మహబూబ్‌నగర్ జిల్లా తరపున దివ్య, విజేత, సునీత, ఆర్తి, నిఖిత అనే విద్యార్థి నులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఊట్కూర్, ఆగస్టు 17: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మండలకేంద్రంలో చోటుచేసుకున్నది. హెడ్‌కానిస్టేబుల్ రమేశ్ సమాచారం మేరకు.. ఊట్కూర్ కుర్వమల్లప్ప, లక్ష్మి దంపతులకు ముగ్గురు కూతుళ్లు. పెద్ద కుమార్తె అంబికకు రెండేళ్లక్రితం భర్తను ఇల్లరికం తెచ్చి పెళ్లిచేశారు. కూతురుకు ఇటీవల బుద్ధిమాంద్యం గల బాలుడు జన్మించడంతో మనస్తాపం చెందిన లక్ష్మి(45) ఈనెల16న పరుగుల మందుతాగి అపస్మారకస్థితికి వెళ్లింది. కుటుంబ సభ్యులు హైదరాబాద్ గాంధీ దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

లక్ష్యాలను ఎంచుకోవాలి

భూత్పూర్, ఆగస్టు 17 : విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని మండల ఎస్సై చంద్రశేఖర్ కోరారు. శనివారం ఎస్సీ ఆదేశాల మేరకు స్థానిక కస్తుర్బా పాఠశాలలో సురక్ష పోలీసు కళాబృందంచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాలికలు చదువుపై శ్రద్దపెట్టాలన్నారు.

పాపన్నగౌడ్ జయంతిని జయప్రదం చేయాలి

మూసాపేట, ఆగస్టు 17 : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రామన్‌గౌడ్ కోరారు.

రేపటి పరీక్షల లీషెడ్యూల్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 17: పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలో ఈనెల 19న నిర్వహించాల్సిన బీజీ, బీఈడీ, ఫార్మసీ కోర్సుల పరీక్షలను రాఖీ పండగ సందర్భంగా రీషెడ్యూల్ చేశామని పీయూ పరీక్షల నిర్వహణ అధికారి డా.రాజ్‌కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. మిగిలిన పరీక్షల షెడ్యూల్, పరీక్ష వేళలు, సెంటర్లలో ఎలాంటి మార్పులు ఉండవన్నారు. రీషెడ్యూల్ చేసిన, పరీక్షల సవరించిన తేదీల సమగ్ర సమాచారం పాలమూరు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

సూచనలు చేస్తున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన

- ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం అర్హులందరికీ పట్టాలు
- దోమల నియంత్రణకు విస్తృతంగా ఫాగింగ్ : కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 17: జిల్లాలో ఖాళీగా ఉన్న బీఎల్‌వో పోస్టులు వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి అదనపు సీఈవో లోకేశ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ విజయేందిరబోయి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జిల్లా అధికారులతో వీసీ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ముందస్తు ఏర్పాట్లలో భాగంగా బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన వీలైనంత త్వరగా ప్రారంభించి, అభ్యంతరాలను పరిష్కరించాలన్నారు.

అర్హులకు పోడు భూములు :

అర్హులైన వారికి పోడు భూముల పట్టాలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కోరారు. శనివారం ఆమె హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి అనసూయ(సీతక్క)తో కలిసి జిల్లా అధికారులతో వీసీ నిర్వహించారు. ఇప్పటి వరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తులు, పట్టాలు అందించిన వాటి వివరాలు నివేదించాలన్నారు. అటవీ, గిరిజన, రెవెన్యూ శాఖల అధికారులు సమగ్ర నివేదిక అందించాలన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని చెప్పారు.

మున్సిపాలిటీల్లో ఫాగింగ్:

జిల్లావ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో ప్రజలు సీజనల్ వ్యాధులబారిన పడకుండా పెద్ద ఎత్తున ఫాగింగ్ చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శనివారం ఆమె మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని బీకేరెడ్డికాలనీ, మర్ల, క్రిస్టియన్‌పల్లి, పాల్‌సాబ్‌గుట్ట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలు దోమల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్, ఆగస్టు 17: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహబూబ్‌నగర్ అర్బన్‌కు చెందిన 160 మంది లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేరుతోనే వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, కౌన్సిలర్లు జలీల్, షాష, జాజిమొగ్గ నర్సింహులు, మోతిలాల్, మునీర్ పాల్గొన్నారు.

గిరిజనులు హక్కులు, చట్టాలను తెలుసుకోవాలి

- అదనపు న్యాయమూర్తి మహమ్మద్ ముద్దాసిర్

జడ్చర్ల(రాజాపూర్), ఆగస్టు 17: గిరిజనులు తమ హక్కులు, చట్టాల గురించి అవగాహన కలిగిఉండాలని జడ్చర్ల కోర్టు అదనపు న్యాయమూర్తి మహమ్మద్ ముద్దాసిర్ అన్నారు. శనివారం రాజాపూర్ మండలం సింగమ్మగూడ తండాలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. సమావేశంలో జడ్చర్ల బార్ అసోషియేషన్ అధ్యక్షుడు జంగయ్య, న్యాయవాదులు ఉన్నారు.

కల్యాణలక్ష్మితో పేదింటి కుటుంబాలకు మేలు

మహ్మదాబాద్, ఆగస్టు 17: కల్యాణలక్ష్మి పథకంతో పేదింటి కుటుంబాలకు మేలు జరుగుతోందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దేశాయిపల్లి ఎక్స్‌రోడ్డులో రైతుల రుణ మాఫీ కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నారాయణ, పాల్గొన్నారు.

ఏవోల బదిలీ

మూసాపేట, ఆగస్టు 17 : మూసాపేట ఏవో రాజేందర్‌రెడ్డితో పాటు, ఏఈవో రాకేష్, అదేవిధంగా అడ్డాకుల ఏవో శ్రీనివాసులు బదిలీ అయ్యినట్లు ఏడీఏ యశ్వంత్‌రావు తెలిపారు. ఏడీఏ శనివారం మూసాపేట, అడ్డాకుల మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవో రాజేందర్‌రెడ్డి మూసాపేట నుంచి చౌదరిగూడెం మండలానికి బదిలీపై వెళ్లినట్లు, మూసాపేటకు రేవల్లినుంచి అనిల్‌కుమార్ ఏవోగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. అదేవిధంగా అడ్డాకుల ఏవో శ్రీనివాసులు మహబూబ్‌నగర్ అర్బన్‌కుబదిలీపై వెళ్లినట్లు తెలిపారు. ఆయన స్థానంలో హైదరాబాద్ నుంచి బ్యూలా అడ్డాకులకు ఏవోగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

మక్తల్, ఆగస్టు 17: పురిటినొప్పులతో బాధపడుతూ అంబులెన్స్‌లో ఓ మహిళ ప్రసవించిన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. 108 సిబ్బంది ఈఎంటీ చంద్రశేఖర్ అందించిన సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మాగనూరుకు చెందిన మహేశ్వరి మొదటి కాన్పు కోసం మక్తల్ ప్రభుత్వాసుపత్రికి రాగా కాళ్లవాపులు ఎక్కువగా ఉండటం వల్ల ఆదివారం మధ్యరాత్రి ఆమెను నారాయణపేట జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేశారు. దీంతో బంధువులు 108లో నారాయణపేటకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో సింగారం గేట్ సమీపాన పురిటి నొప్పులు భారీస్థాయిలో రావడంతో 108 సిబ్బంది అంబులెన్స్‌లోనే సాధారణ ప్రసవం చేయగా, మగబిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. అనంతరం నారాయణపేట జిల్లా ఆస్పత్రికి తరలించారు.

జాతీయ రహదారిపై కంటైనర్ బోల్తా

బాలానగర్, ఆగస్టు 17: జాతీయ రహదారిపై రాజాపూర్ పోలీస్‌స్టేషన్ సమీపంలో శనివారం సాయంత్రం ఓ భారీ కంటైనర్ బోల్తాపడింది. హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వెళ్తున్న కంటైనర్ రాజాపూర్ శివారులోని సూర్యజ్యోతి పరిశ్రమ సమీపంలో ముందు వెళ్తున్న కారును ఢీకొట్టి, అదే వేగంతో డివైడర్‌ను ఢీకొంది. రహదారికి అవతలి(కర్నూలు-హైద్రాబాద్) వైపు బోల్తాపడింది. ఈ సమయంలో వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో సుమారు రెండు గంటల పాటు వాహనాలు